PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 28-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :53 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ పేరు..

## ప్రతిపాదించిన జస్టిస్ గవాయ్



2లో

# డిజిటల్ అరెస్ట్..

## అత్యంత భయంకరమైన ముప్పు: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



దిల్లీ: డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు.

పేజి 2లో



## మనీవ్యూ'కు టోపీ..

# 3 గంటల్లో రూ.49 కోట్లు దోచేశారు..

రుణాలిచ్చే యాప్‌నకే సైబర్ నేరగాళ్లు కుచ్చుటోపీ పెట్టారు. యాప్ ఏపీఐ సిస్టమ్‌లోకి చొరబడిన హ్యాకర్లు.. మూడు గంటల వ్యవధిలోనే రూ. 49 కోట్లు కొట్టేశారు . జాతీయ మీడియా కథనాల ప్రకారం..

విజ్డమ్ ఫైనాన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నడుస్తోన్న మనీవ్యూ యాప్ ను హ్యాకర్లు టార్గెట్ చేశారు. దుబాయ్, చైనా, హాంకాంగ్, ఫిలిప్పైన్స్ నుంచి అంతర్జాతీయ ముఠా సైబర్ దాడికి పాల్పడింది. యాప్‌నకు చెందిన ఏపీఐ కీని ఉపయోగించి మూడు గంటల వ్యవధిలో రూ. 49 కోట్లను 653 నకిలీ ఖాతాల్లోకి బదిలీచేశారని బెంగళూరులోని సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ వెల్లడించింది. దుబాయ్‌లోని భారత సంతతికి చెందిన వ్యక్తి ఈ దాడికి సూత్రధారని వెల్లడించింది.

పేజి 2లో



# మొంథా తుపాను..

## ఒక్కో కుటుంబానికి రూ.3 వేల సాయం: చంద్రబాబు



- పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలి.
- పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలి.
- కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేయాలి.
- పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి.
- జిల్లాల్లో అత్యవసర వైద్య సేవలు అందించే సిబ్బంది అందుబాటులో ఉండాలి.
- భవిష్యత్‌లో వచ్చే తుపాన్లను ఎదుర్కొనే విధంగా ఈ కార్యాచరణ ఒక రోల్‌మోడల్‌గా ఉండాలి.



## రైతులకు నష్టం జరగకుండా పంటలు కొనుగోలు చేయాలి: సీఎం రేవంత్

2లో

- పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత మరియు తేమ శాతాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.
- పత్తిలో తేమ 12 శాతానికి మించకుండా చూసుకోవాలని సూచించారు.
- తేమ శాతం 12% మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదని స్పష్టం చేశారు.
- పత్తి రైతులకు గరిష్ఠ మద్దతు ధర అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, ఈ విషయంలో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ కూడా రాశామని తెలిపారు.



# మొంథా తుపాను..

## సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు కు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో పలు అంశాలపై సీఎంతో ప్రధాని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలను మోదీకి చంద్రబాబు వివరించారు. అనంతరం ఆర్టీజీఎస్‌లో మంత్రులు లోకేశ్, అనిత, సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేశ్‌కు సీఎం సూచించారు.

పేజి 2లో

## తుపానుపై సామాజిక మాధ్యమాల్లో సంయమనం పాటించాలి: హోంమంత్రి అనిత



అమరావతి: 'మొంథా' తుపాను నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు సమాచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ హోంమంత్రి అనిత సూచించారు. తుపానుపై సామాజిక మాధ్యమాల్లో సంయమనం పాటించాలని.. థంబ్‌నెయిల్స్‌తో ప్రజలను తప్పుదారి పట్టించవద్దని పేర్కొన్నారు. సంచలన హెడ్డింగ్‌లతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు. తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని.. తప్పుడు ప్రచారాలకు, గందరగోళానికి ఆస్కారం ఇవ్వొద్దని పేర్కొన్నారు.

## పత్తిలో తేమ 12 శాతం మించకుండా చూసుకోవాలి: మంత్రి తుమ్మల

పేజి 2లో



## గేట్లు, స్యూయిజ్‌లు, సక్రమంగా పనిచేసేలా చూడండి



2లో

- ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- సచివాలయం నుంచి సమీక్షించిన మంత్రి నిమ్మల



## కాకినాడ వద్ద తీరం దాటనున్న

# మొంథా తుఫాన

### అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలి

### జిల్లా అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష

మొంథా తుపాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు.మొంథా తుపాను కాకినాడ ప్రాంతంలో తీరం దాటనుందని తెలిపారు. ఈ క్రమంలో కాకినాడ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పి. నారాయణ, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో అధికారులకి పలు కీలక సూచనలు చేశారు డిప్యూటీ సీఎం. కాకినాడ జిల్లాలో 12 మండలాలపై మొంథా తుపాను ప్రభావం ఉంటుందని తెలిసిన క్రమంలో ముందస్తు చర్యలు పకడ్బందీగా ఉండాలని సూచించారు పవన్ కల్యాణ్.

పేజి 2లో



2లో

## ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

- బాకీపడ్డ 24 వేలు ఒక్కొక్కరి ఖాతాలో వేయాలి
- ఆటోడ్రైవర్లకు మద్దతుగా హరీష్ రావు డిమాండ్

# సంపాదకీయం

## నటులు కులదైవాలా

ఇద్దరు సినిమా వాళ్ల మధ్య ఎప్పటి నుంచో ఉన్న వైషమ్యాల నేపథ్యంలో శాసనసభలో చోటుచేసుకున్న ఒక సంఘటన... ఆంధ్రప్రదేశ్‌లో మరో సమస్యే లేనట్టుగా అదే ప్రధాన సమస్యగా మారడమేమిటి? శాసనసభలో చోటుచేసుకున్న సంభాషణలను రికార్డుల నుంచి తొలగించినా అదే అంశాన్ని పట్టుకొని వేలాడటమేమిటి? హవ్వ... నవ్విపోదురుగాక! ఈ ఎపిసోడ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పరిస్థితి చూస్తే జాలేస్తుంది. కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్నట్టుగా ఆయన నలిగిపోతున్నారు. ఈ మొత్తం వ్యవహారాన్ని విడిగా చూడలేం. ఆంధ్రప్రదేశ్‌ను పట్టి పీడిస్తున్న కుల జాఢ్యం వల్ల సమస్య కానిది కూడా సమస్యగా మారుతోంది. నిజానికి శాసనసభలో ఆ రోజు తెలుగుదేశం సభ్యుడు నందమూరి బాలకృష్ణ అన్న మాటలను కాదు %-% నిండు సభలో ఆయన ప్రవర్తించిన తీరును తప్పు పట్టాలి. బాలకృష్ణ శాసనసభకు ఎన్నికవడం ఇది మొదటిసారి కాదు. మూడో పర్యాయం. సభ మర్యాదల గురించి ఆయనకు తెలియదని అనుకోగలమా? చలువ కళ్లద్దాలను తలపైకి నెట్టి, రెండు జేబులలో చేతులు పెట్టుకొని ఆయన మాట్లాడటం సభా మర్యాదలను ఉల్లంఘించడమే! ఒకప్పుడు సభ్యుడు ఎవరైనా ఇలా ప్రవర్తించి ఉంటే సభాపతి తీవ్రంగా మందలించి ఉండేవారు. గతంలో సభ్యులు సభలో వార్తా పత్రికలు చదవడాన్ని కూడా సభాపతులు అనుమతించేవారు కాదు. ఇప్పుడా మర్యాదలు, సంప్రదాయాలు గాలికి పోయాయి. ఎన్టీఆర్ అంతటి వారు కూడా తను వాడిన మాటలకు సభలో ఇబ్బంది పడాల్సి వచ్చింది. చివరకు శాసనసభను బహిష్కరించాల్సిన తీవ్ర నిర్ణయాన్ని అప్పుడు ఆయన తీసుకున్నారు. ఆ రోజు కాంగ్రెస్ సభ్యురాలు నన్నపనేని రాజకుమారి ఎన్టీఆర్‌ను విమర్శిస్తూ ఒక కాగితం చూపించారు. 1983లో తన పార్టీ తరఫున తొలిసారి నెగ్గి ఎమ్మెల్యే అయిన రాజకుమారి సభలో తనను విమర్శించడాన్ని జీర్ణించుకోలేని ఎన్టీఆర్ 'ఆ కాగితాన్ని మడిచి...' అని ఇంకేదో అన్నారు. అంతే, అధికార కాంగ్రెస్ సభ్యులు ఆయనపై విరుచుకుపడ్డారు. క్షమాపణలు చెప్పాలని కోరారు. దీంతో అహం దెబ్బతిన్న ఎన్టీఆర్ విసవిసా నడుచుకుంటూ సభాపతి స్థానం వద్దకు వెళ్లి తన భుజంపై ఉన్న కండువాను పోడియంపై పెట్టి తన స్థానం వద్దకు వెళ్లి, తనకు జరిగిన అవమానానికి నిరసనగా శాసనసభను బహిష్కరిస్తున్నానని ప్రకటించి సభ నుంచి వెళ్లిపోయారు. నిజానికి ఎన్టీఆర్ అంత తీవ్ర నిర్ణయం తీసుకుంటారని తెలుగుదేశం పార్టీ వారెవరికీ తెలియదు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ఎన్టీఆర్ సభకు హాజరు కాకూడదని నిర్ణయించుకోవడంతో చంద్రబాబు నాయుడే ప్రతిపక్ష నాయకుడి పాత్ర పోషించారు. ఇది గతం! సభలో పాటించవలసిన నియమాలు, సంప్రదాయాలకు అప్పట్లో అంత విలువ ఉండేది. కాలక్రమంలో సభాపతులు తమ పట్టు కోల్పోతూ వచ్చారు. ముఖ్యమంత్రుల కనుసన్నల్లో పనిచేయడానికి అలవాటుపడ్డారు. ఇప్పుడు అసలు విషయానికి వద్దాం!

నందమూరి బాలకృష్ణ ఆ రోజు చిరంజీవిని ఏమన్నారో స్పష్టత లేదు. కానీ... మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత సభలో సభ్యుడైన జగన్మోహన్‌రెడ్డిని మాత్రం పరోక్షంగా సైకోగాడు అని బాలకృష్ణ వ్యాఖ్యానించారు. నిండు సభలో సహచర సభ్యుడిని సైకోగాడు అనడం, కళ్లజోడును తలపైకి నెట్టుకొని, జేబుల్లో చేతులు పెట్టుకొని మాట్లాడటం కచ్చితంగా అభ్యంతరకరమే. సభాపతి స్థానంలో ఉండిన ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు కూడా దీనిపై అభ్యంతరం చెప్పకుండా మౌనంగా ఉండిపోయారు. సభా నాయకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు అయినా చొరవ తీసుకొని బాలకృష్ణను సరిదిద్ది ఉండవలసింది. ఇవేమీ జరగకపోగా చిరంజీవిని ఉద్దేశించి బాలకృష్ణ అవమానకరంగా మాట్లాడినట్టుగా ప్రచారం జరిగింది. ఇంకేముందీ, కులాల కుంపట్లు రాజుకున్నాయి. మెగాస్టార్ చిరంజీవికి మద్దతుగా ఆయన అభిమానులు, బాలకృష్ణకు మద్దతుగా ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోయారు. చిరంజీవి తరఫున మాట్లాడిన కొందరైతే ఆయనను ఏమైనా అంటే చంపేస్తామని హెచ్చరించేదాకా ఆవేశపడిపోయారు. కమ్మ%-%కాపు కులాల మధ్య కుంపట్లు రాజుకోవడంతో ఆ మంటల్లో చలి కాచుకొనే ప్రయత్నాన్ని వైసీపీ వాళ్లు చేశారు. రాష్ట్రంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉంది. కూటమి ప్రభుత్వంలోనూ, కూటమిలోనూ తాము ఆరాధించే పవన్ కల్యాణ్‌ది ప్రధాన పాత్ర అయినందున కాపులు ఆక్రోశపడ్డారు. ప్రతిగా కమ్మవాళ్లు కూడా స్పందించారు. ఈ రెండు కులాలనూ విడదీస్తే రాజకీయంగా లాభిస్తుందని భావించిన వైసీపీ నాయకులు తెర వెనుక నుంచి కాపులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. సినిమా వేరు%-% రాజకీయం వేరు అన్నది మరుగున పడింది. ఆంధ్రప్రదేశ్‌లో చాలా కాలం నుంచి రాజకీయాలు, సినిమా కలగాపులగం అయ్యాయి. అదే సమయంలో అధికారం కోసం, ఆధిపత్యం కోసం మూడు కులాల మధ్య పోరాటం మొదలైంది. రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీపై రెడ్ల పార్టీగా ముద్రపడలేదు. కాకపోతే అధిక శాతం రెడ్లు ఆ పార్టీకి మద్దతు పలికేవారు. జగన్‌రెడ్డి సొంత పార్టీ పెట్టుకున్న తర్వాత రెడ్లు ఆయనను సొంతం చేసుకున్నారు. అదే సమయంలో మెజారిటీ క్రైస్తవులు కూడా జగన్‌ను తమ సొంతం అనుకున్నారు. తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపించిన నాటి నుంచి కమ్మ వాళ్లు ఆ పార్టీని తమ సొంత పార్టీగా భావించడం మొదలుపెట్టారు. పార్టీ నాయకత్వం చంద్రబాబు నాయుడి చేతుల్లోకి వచ్చిన తర్వాత ఆయన తనపై కుల ముద్ర పడకుండా జాగ్రత్త పడ్డారు. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని ప్రారంభించారు. అనుభవరాహిత్యంతోపాటు ఇతరత్రా కారణాల వల్ల రాజకీయంగా ఆయన విఫలమయ్యారు. తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి క్రమంగా రాజకీయాలకు దూరం జరిగారు.

కమ్మ, రెడ్లతో పోల్చితే సంఖ్యా బలం అధికంగా ఉన్న కాపులను ఈ పరిణామం నిరాశపరిచింది. తమ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి పదవి దక్కకపోవడమేమిటి? అని మదనపడుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ జనసేన పార్టీని ప్రారంభించారు. దీంతో కాపులలో మళ్లీ ఆశలు చిగురించాయి. పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడాలన్న కాంక్ష వారిలో మళ్లీ చిగురించింది. అయితే 2019 ఎన్నికల్లో సొంతంగా పోటీకి దిగిన జనసేన పార్టీకి కేవలం ఒక్క సీటే లభించింది. రెండు స్థానాల్లో పోటీ చేసిన పవన్ కల్యాణ్ సైతం రెండు చోట్లా ఓడిపోయారు. అయినా ఆయన నిరాశ చెందకుండా పార్టీని కొనసాగించారు. దురదృష్టవశాత్తు ఆయన అభిమానుల వ్యాఖ్యలు, పవర్తన కారణంగా జనసేన అంటే కాపుల పార్టీగా ముద్రపడింది. అదే సమయంలో ముఖ్యమంత్రిగా ఉండిన జగన్మోహన్‌రెడ్డి కమ్మ కులస్తులను ద్వేషించడంతోపాటు ఆ కులానికి చెందిన ప్రముఖులను వేధించడంతో ఆ సామాజిక వర్గం వారంతా గంపగుత్తగా తెలుగుదేశం పార్టీకి జైకొట్టారు. తన బలం%-%బలహీనత గుర్తించిన పవన్ కల్యాణ్ తెలుగుదేశం పార్టీతో జతకట్టారు. చంద్రబాబుకు కూడా ఈ పొత్తు అనివార్యం అయింది. భారతీయ జనతా పార్టీ కూడా చేతులు కలపడంతో మూడు పార్టీలూ ఎన్డీయే కూటమిగా ఎన్నికలకు వెళ్లాయి. ఆ తర్వాత ఏం జరిగిందో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరస్పరం గౌరవించుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఒకరకంగా వారిరువురికీ ఇది ఒక రాజకీయ అనివార్యత. ఈ తరుణంలో బాలకృష్ణ వ్యాఖ్యలు సరికొత్త వివాదాన్ని తెరమీదకు తెచ్చాయి. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి సినిమా పరిశ్రమలో కష్టపడి పైకి వచ్చిన చిరంజీవిని అవమానించారని పవన్ కల్యాణ్ సైతం ఎన్నో సందర్భాలలో అన్నారు. ఇప్పుడు ఏర్పడిన తాజా వివాదంతో.. 'ఆ రోజు ఏమీ జరగలేదు. జగన్‌రెడ్డి మమ్మల్ని బాగా చూసుకున్నారు' అని కొంత మంది జగన్ తరఫున వకల్తా పుచ్చుకొని మాట్లాడారు. అప్పట్లో జగన్‌రెడ్డి తన పట్ల అమర్యాదగా ప్రవర్తించి ఉండకపోతే కనీసం చిరంజీవి అయినా అప్పుడే స్పష్టం చేసి ఉండాల్సింది. అదేమీ జరగకపోవడంతో చిరంజీవికి అవమానం జరిగిందనే అందరూ భావించారు.

**కుటుంబాలు... కులాల కుంపట్లు...**

ఈ విషయం అలా ఉంచితే, ముఖ్యమంత్రి కుర్చీకోసం మూడు కులాల మధ్య మొదలైన ఆధిపత్య పోరు ఇప్పుడు మూడు కుటుంబాల మధ్య కేంద్రీకృతం అయింది. మెజారిటీ రెడ్లు, క్రైస్తవులు, ఎక్కువ మంది ముస్లింలు వైఎస్ రాజశేఖరరెడ్డి వారసుడిగా జగన్మోహన్‌రెడ్డిని మాత్రమే గుర్తించారు. రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిలను కూడా వారు ఆయన రాజకీయ వారసురాలిగా గుర్తించడం లేదు. ప్రతిగా కమ్మవారు నారా చంద్రబాబు కుటుంబానికి సంఘీభావం ప్రకటించారు. కాపులు తమ సామాజిక వర్గానికి ఏకైక ప్రతినిధిగా కొణిదల కుటుంబాన్ని తలకెత్తుకున్నారు. నిజానికి ఈ

# మొంథా తుపాను..

**మొదటి పేజీ తరువాయి**

**శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు రెడ్ అలర్ట్**

"ప్రతి గంటకూ తుపాను కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలి. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి. కాల్వ గట్లు పటిష్ఠం చేసి పంటలకు నష్టం జరగకుండా చూడాలి. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలి. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# కాకినాడ వద్ద తీరం దాటనున్న మొంథా తుఫాన్

**మొదటి పేజీ తరువాయి**

ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు వారికి అవసరమైన ఆహారం, రక్షిత తాగునీరు, పాలు, ఔషధాలు సమకూర్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు, గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని ప్రజలకి తెలియ జేయాలని సూచించారు పవన్ కల్యాణ్. ప్రజలు ఎలాంటి ఆందోళనకి గురికాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొంథా తుపాను తీరం దాటే సమయంలో గాలుల తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యుత్ స్తంభాలు పడిపోయే అవకాశం ఉంటుందని తెలిపారు. తుపాను దృష్ట్యా విద్యుత్ స్తంభాలు ఒకవేళ పడిపోతే వాటి పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, రోగుల వివరాలు తెలుసుకొని.. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని దిశానిర్దేశర చేశారు. 24 గంటలూ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# ఆట డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ రేవంత్ రెడ్డి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు బాకీ పడిన రూ.24 వేలు ఎంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీని నెరవేరుస్తారని చెప్పారు. కోకాపేటలోని తన నివాసం నుంచి ఎర్రగడ్డకు, అక్కడి నుంచి తెలంగాణ భవన్ వరకు హరీశ్ రావు ఆటోలో ప్రయాణించారు. అనంతరం మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. రైతులు, చిరు ఉద్యోగులు, మహిళలు, ఆటో డ్రైవర్లు కావచ్చు.. అందరూ ఆవేదనలో ఉన్నారు. ఆటో డ్రైవర్ల పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంది. పేరుకి ఉచిత బస్సు అన్నారు, మహిళలకు ఫ్రీ అన్నారు. మొగోళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నారు. టికెట్ రేట్లు పెంచి కుటుంబం మీద భారం వేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదుసార్లు బస్ చార్జీలు పెంచింది. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్‌కి వచ్చి సినిమా నటులకంటే ఎక్కువ యాక్టింగ్ చేశారు. చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో మెట్ల మీద కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారు. నిరుద్యోగులను వాడుకొని ఓట్లు, డబ్బులు తీసుకొని.. నిరుద్యోగ యువతీ యువకులను వదిలేశారు. నాడు రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి ఇదే యూసఫ్‌గూడా జూబ్లీహిల్స్‌లో ఆటో ఎక్కి ఆటో కార్మికులకు అరచేతిలో వైకుంఠం చూపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.12 వేలు ఇస్తామని చెప్పారు. ఆటోనగర్, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఆటోనగర్ అసలే లేదు. ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచుతామని పత్తా లేదు. ఇస్తామన్న రూ.12 వేలకి దిక్కు లేదు. రాష్ట్రంలో ఉన్న 5 నుంచి 6 లక్షల ఆటోలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్క ఆటోకు రూ.24 వేలు బాకీ పడింది. ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.ముఖ్యమంత్రి, మంత్రులు వాటాల కోసం తన్నుకుంటున్నారు. వాటికోసం పైసలు ఉన్నాయి. కానీ ఆటో కార్మికులకు నెలకు రూ.1000 ఇవ్వడానికి లేవా?. రేవంత్ రెడ్డి నెల నెల మూటలు మోస్తూ ఢిల్లీకి కప్పం కడుతున్నాడు. ఆటో డ్రైవర్లు అంటే ఎందుకు అంత చిన్న చూపు. లక్ష కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తున్నాం, లక్ష కోట్లతో ఫోర్త్ సిటీ నిర్మిస్తానంటున్నావు. కానీ ఆటో డ్రైవర్లకు నెలకు రూ.1000 ఇవ్వలేవా రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. మరోసారి రాహుల్ గాంధీ హైదరాబాద్ వస్తే శంషాబాద్‌లో ఆటోలతో నిరసన తెలుపుతాం. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆటో కార్మికుల బాధ తెలవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. వెంటనే బాకీ పడ్డ రూ.24 వేలు ప్రతి ఆటో డ్రైవర్‌కి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రూ.3 లక్షలు ఫీజు పెంచితే మద్యం టెండర్లపై రూ.3 వేల కోట్లు ప్రభుత్వానికి వచ్చాయి. అందులో నుంచి రూ.1500 కోట్లు ఆటో కార్మికులకు ఇచ్చి వారిని కాపాడాలని డిమాండ్ చేచేశారు. ఇప్పటివరకు 161 మంది ఆటో కార్మికులు చనిపోయారు. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. తప్పకుండా మిమ్మల్ని కాపాడుకుంటాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆటో కార్మికులు ఎక్కడ ఉన్నా కాంగ్రెస్‌ని ఓడించేలా పనిచేయండని పిలుపునిచ్చారు.

# గేట్లు, స్యూయిజ్‌లు, సక్రమంగా పనిచేసేలా చూడండి

**మొదటి పేజీ తరువాయి**

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఈ స్దాయి నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలు జారీ చేశారు. గేట్లు, స్యూయిజ్‌లు, సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. చెరువులు, కాల్వగట్లు కోతకు గురైతే తక్షణమే మరమ్మతులు చేయాలని ఆజ్ఞాపించారు. దిగువకు నీరు విడుదల చేసే ముందు, సమీప నీటి ప్రవాహ ప్రాంత ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు మార్గనిర్దేశర చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షకు కడా స్పెషల్ కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకి తుపాను నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకోని, బుడమేరు డైవర్షన్ ఛానెల్‌పై నిరంతర నిఘా ఉంచాలని దిశానిర్దేశర చేశారు. వెలగలేరు రెగ్యులేటర్ నుంచి ఎనికేపాడు యూటీ వరకు విజయవాడ నగర పరిధిలో.. పాత బుడమేరు సమీప ప్రాంతంలో నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించాలని ఆదేశించారు. ఎర్ర కాలువ, యనమదురు డ్రైన్, బురద కాలువ, సుద్ద వాగు, ఏలేరు రిజర్వాయర్, రైవాడ కాలువ వంటి వాటిపై నిరంతరం నిఘా పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పోలీస్, విద్యుత్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్, శాఖలతో ఎప్పటికప్పుడూ సమన్వయం చేసుకోవాలని మంత్రి నిమ్మల రామానాయుడు సూచనలు చేశారు.

# పత్తిలో తేమ 12 శాతం మించకుండా చూసుకోవాలి: మంత్రి తుమ్మల

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్: పత్తి విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతం దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. పత్తిలో తేమ 12 శాతం మించితే.. కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదన్నారు. కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ రాశామని.. పత్తి రైతులకు మద్దతు ధర దక్కేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు వివరించారు.

# డిజిటల్ అరెస్ట్..

## అత్యంత భయంకరమైన ముప్పు: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

**మొదటి పేజీ తరువాయి**



పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు.

సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

# మనీవ్యూ'కు టోపీ..

## 3 గంటల్లో రూ.49 కోట్లు దోచేశారు..

**మొదటి పేజీ తరువాయి**

బెళగావిలోని ఇస్మాయిల్ నుంచి వర్చువల్ ప్రైవేట్ సర్వర్ ను కొనుగోలు చేసి, సైబర్ దాడికి పాల్పడ్డాడు.

రూ.10 కోట్లు ఇవ్వకపోతే మీ కుమారుడిని చంపేస్తాం!

ఈ కేసులో బెంగళూరు కు చెందిన సీసీబీ.. ఇస్మాయిల్‌తో పాటు మహారాష్ట్రకు చెందిన మరో వ్యక్తిని అరెస్టు చేసింది. ఈ రెండో నిందితుడు పేరు మీద ఉన్న నకిలీ ఖాతాకు కూడా డబ్బు బదిలీ అయింది. అలాగే ఇతర బ్యాంక్ ఖాతాల్లోని రూ.10 కోట్లను అధికారులు ఫ్రీజ్ చేశారు. ల్యాప్‌టాప్‌లు, పెన్‌డ్రైవ్‌లను సీజ్ చేశారు. దుబాయ్‌లో ముగ్గురు, హాంకాంగ్‌లో ఇద్దరు అనుమానితులను గుర్తించారు. వారిని పట్టుకునేందుకు అంతర్జాతీయ సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, మనీవ్యూ వంటి యాప్‌లు.. బ్యాంకులు, సర్వర్లతో కమ్యూనికేట్ చేయడానికి అనుమతించే డిజిటల్ ఇంటర్‌ఫేస్‌నే ఏపీఐ అంటారు.

# తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ పేరు..

**మొదటి పేజీ తరువాయి**

దిల్లీ: భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ఎంపికయ్యే అవకాశాలున్నాయి. తదుపరి సీజేఐగా ఆయన పేరును ప్రతిపాదిస్తూ సుప్రీంకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ కేంద్ర న్యాయశాఖకు లేఖ పంపారు. ఈ మేరకు అధికారిక వర్గాలు సోమవారం వెల్లడించాయి.సీజేఐ పదవీ విరమణకు నెల రోజుల ముందుగా తదుపరి ప్రధాన న్యాయమూర్తి నియామక ప్రక్రియను ప్రారంభించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ ఏడాది మే నెలలో సీజేఐగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బి.ఆర్.గవాయ్ పదవీకాలం నవంబరు 23తో ముగియనుంది. దీంతో తదుపరి సీజేఐ నియామకం కోసం కేంద్రం ఇటీవల ప్రక్రియను ప్రారంభించింది.

**మేమొస్తే చెత్తబుట్టలోకి వక్ఫ్ చట్టం: తేజస్వి**

సాధారణంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల్లో అత్యంత సీనియర్‌ను ఈ పదవి వరిస్తుంది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ బి.ఆర్. గవాయ్ తర్వాత సుప్రీంకోర్టులో జస్టిస్ సూర్యకాంత్ సీనియర్‌గా ఉన్నారు. ఆయన నియామకానికి రాష్ట్రపతి ఆమోదం లభిస్తే.. 53వ భారత ప్రధాన న్యాయమూర్తిగా నవంబరు 24న ప్రమాణం చేస్తారు. 2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగుతారు. జస్టిస్ సూర్యకాంత్ హరియాణాలోని హిస్సార్ జిల్లాలో 1962 ఫిబ్రవరి 10న మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు.

# మొంథా తుపాను..

**మొదటి పేజీ తరువాయి**

అమరావతి: రాష్ట్రం వైపు వేగంగా దూసుకొస్తున్న మొంథా తుపానుపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం చంద్రబాబు (%జష్ట్రుఅఎతీుఎ్ఝఎబ%) టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని పేర్కొన్నారు. కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేయాలన్నారు. పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లాల్లో అత్యవసర వైద్య సేవలు అందించే సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. భవిష్యత్‌లో వచ్చే తుపాన్లను ఎదుర్కొనే విధంగా ఈ కార్యాచరణ ఒక రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం అధికారులకు సూచించారు."పునరావాస కేంద్రాలకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జులను నియమించాలి. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా, ఎక్కడా కలుషితం కాకుండా చూసుకోవాలి. ప్రభావిత జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించాలి. ఎక్కడా ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలి. జిల్లాల్లో తుపాను రక్షణ చర్యలను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లదే. వాలంటీర్లుగా వచ్చే వారిని సహాయక కార్యక్రమాలకు వినియోగించుకోవాలి. ప్రభుత్వ యంత్రాంగమంతా నిబద్ధతతో పనిచేసి మొంథా తుపానును సమర్థవంతంగా ఎదుర్కోవాలి. మానవ ప్రయత్నంలో ఎలాంటి అలసత్వం కనిపించకూడదు" అని సీఎం పేర్కొన్నారు.

# రైతులకు నష్టం జరగకుండా పంటలు కొనుగోలు చేయాలి: సీఎం రేవంత్

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్: తెలంగాణకు వర్ష సూచన దృష్ట్యా రైతులకు నష్టం కలగకుండా పంటలు కొనుగోలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఎం ఆదేశాలతో సాయంత్రం కలెక్టర్లతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. పంటల కొనుగోళ్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించనున్నారు. పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతాన్ని దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పత్తిలో తేమ 12 శాతానికి మించకుండా చూసుకోవాలని సూచించారు. అంతకు మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదన్నారు. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహన్‌కు లేఖ రాశామని.. పత్తి రైతులకు గరిష్ఠ మద్దతు ధర అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

# ప్రొఫెసర్ పావనమూర్తి మనకిక లేరు !

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**

తొలితరం అంబేద్కరైట్, బుద్ధిస్ట్ ప్రొఫెసర్ చింతకాయల పావనమూర్తి ఉదయం తన 88 ఏళ్ళ వయసులో విశాఖపట్టణంలో మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రసిద్ధి చెందిన ఆంధ్రా యూనివర్సిటీ పాలిటిక్స్ ప్రొఫెసర్ గా పనిచేసి వేలాది మంది విద్యార్థులను అంబేద్కర్ వాదులుగా తీర్చిదిద్దిన మొదటి తరం అంబేద్కర్ వాది. ప్రొఫెసర్ సి. పావనమూర్తి: అంబేద్కర్ ఆలోచలకు ఒక మార్గదర్శకుడు ! ఈ ఉదయం విశాఖపట్నంలో ఒక గొప్ప మేధావి, తొలి తరం అంబేద్కరైట్, బౌద్ధ ధర్మ ప్రచారకుడు చింతకాయల పావనమూర్తి మనల్ని వదిలి వెళ్లిపోయారు. ఆంధ్రా యూనివర్సిటీలో రాజకీయ శాస్త్రం ప్రొఫెసర్‌గా పదమల శ్రమించి, వేలాది మంది విద్యార్థులను బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల దారిలో నడిపిన ఆయన, తెలుగు ప్రజల హృదయాల్లో అంబేద్కర్ భావజాలాన్ని గాఢంగా నాటిన మహానుభావుడు. పావనమూర్తి విరామం అంబేద్కరైట్ ఉద్యమానికి, బౌద్ధ ధర్మ ప్రచారానికి ఒక దారుణ నష్టం. ఆయన జీవితం మాత్రమే కాకుండా, ఆయన శ్రమలు, ఆయన చైతన్యం మనల్ని ఎప్పటికీ ప్రేరేపిస్తూ ఉంటాయి. బాల్యం నుంచే అంబేద్కర్ రచనలు ఆయన రక్తంలో కలిసిపోయాయి. ఆ చిన్న మనసులో బాబాసాహెబ్ ఆలోచనలు విత్తనాలుగా పడి, ఒక గొప్ప వృక్షంగా ఎదిగాయి. ఆ వృక్షం నీడలో వేలాది మంది విద్యార్థులు ఆశ్రయం పొందారు. ఆంధ్రా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఆయన గది ఒక పుణ్యక్షేత్రంగా మారింది. అక్కడికి వచ్చిన ప్రతి యువకుడు, యువతి జాతి వివక్ష బాధలతో, సమాజం అణచివేతలతో ఆయన మాటల్లో ఆశను, ఆత్మవిశ్వాసాన్ని, పోరాట దీక్షను పొందారు. “అంబేద్కర్ ఆశయాలు మీ ఆయుధాలు!” అని ఆయన చెప్పిన ప్రతి మాట, ఒక మంటగా మారి వారి హృదయాల్లో దీపంగా మారింది. ఆ దీపాలు ఇప్పుడు గోదావరి తీరాల్లో, కళింగాంధ్ర గ్రామాల్లో, విశాఖ రోడ్లపై, దళిత బస్తీల్లో, బౌద్ధ విహారాల్లో ఎక్కడ చూసినా మెరుస్తున్నాయి. ఆ మెరుపులు పావనమూర్తి కన్నీళ్లు కావు... ఆయన గర్వం, ఆయన ఆనందం! ఆయన శిష్యులు ఎంతమందో కాదు ఒక తరమంతా! చాలామంది ప్రముఖులు, ఉద్యమకారులు, మేధావులు గుండెలు దడపుకుంటూ చెప్పుకుంటారు: “మేము పావనమూర్తి శిష్యులం!” ఆ మాటల్లో గర్వం ఉంటుంది, కానీ ఇప్పుడు కన్నీరు



కూడా కలిసిపోతుంది. విశాఖ అంటే అంబేద్కరైట్లకు గుర్తొచ్చేది ఆయన ముఖమే. ఆ ముఖంలోని చిరునవ్వు, ఆ కళ్లలోని తీక్షణత, ఆ మాటల్లోని ధైర్యం ఇవన్నీ ఇప్పుడు జ్ఞాపకాలుగా మారాయి. కానీ ఆ జ్ఞాపకాలు చనిపోవు... అవి మనల్ని బతికిస్తాయి!

# సతి ప్రథ అనేది ముఘాల్ మరియు మిషనరీస్

## కాలపు కట్టు కథలు, దీనికి సనాతన ధర్మంతో సంబంధం లేదు

**– వేదాలలో లేదా పురాణాలలో, సతి అనే ఆచారం గురించి ప్రస్తావన లేదు.**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 27 ప్రతినిధి**

వలసరాజ్యాల కాలంలో, హిందూ సంస్కృతిని కించపరచడానికి, కొన్ని ఆత్మహత్య సంఘటనలను బలవంతంగా సతి అని పిలుస్తారు, దానిని హిందూ ఆచారంగా ముద్రవేస్తారు. అన్నింటిలో మొదటిది, ‘సతి’ అనే పేరు ఆత్మహత్యకు లేదా ఒకరి స్వంత కోరికతో ఒకరి శరీరాన్ని త్యాగం చేయడానికి అనుచితమైనది.

తన తండ్రి ప్రజాపతి దక్షుడు మహాదేవుడిని అవమానించడాన్ని తట్టుకోలేక మాత సతి తన శరీరాన్ని త్యాగం చేసింది. అదనంగా, దక్ష యజ్ఞానికి హాజరుకావద్దని హెచ్చరించిన మహాదేవ్ మాటలను విననందుకు ఆమె విచారం వ్యక్తం చేసింది. సతి తన భర్త శివుడికి ఆది (ప్రారంభం) లేదా అంతం (ముగింపు) లేనందున ఆమె ఎప్పుడూ విధవరాలు కాలేదు. సతి తన భర్త శివుని చితిలోకి ఎప్పుడూ దూకలేదు. ఒక వెర్రివాడు వికృత మనస్తత్వం ఉన్న వ్యక్తి మాత్రమే “ఒక విధవరాలు తనను తాను దహనం చేసుకుంటుంది, సాధారణంగా తన మరణించిన భర్త చితిపై పడుకుని” అనే చర్యను సతి అని పిలుస్తారు. ఈ పేరు మా సతి త్యాగాన్ని పాడు చేయడానికి మరియు హిందూ మతాన్ని కించపరచడానికి మాత్రమే ఉంచబడింది.

ఇప్పుడు సతి అనే ఏదైనా ఆచారం కోసం పురాణాలు మరియు వేదాలను పరిశీలిద్దాం.

**ముందుగా, రామాయణం మరియు మహాభారతం తీసుకుందాం:**

మర్యాద పురుషోత్తమ ప్రభు శ్రీరాముని తండ్రి దశరథ రాజుకు ముగ్గురు భార్యలు ఉన్నారు: కౌసల్య, కైకేయి మరియు సుమిత్ర. దశరథుడు మరణించినప్పుడు, అతని భార్యలు ఎవరూ తమ భర్త చితికి పడి తమను తాము దహనం చేసుకోలేదు. సతి హిందూ ఆచారం అయితే, దశరథుని భార్యలు దానిని ఎందుకు ఆచరించలేదు? ఇప్పుడు మహాభారతం నుండి ఒక ఉదాహరణ తీసుకుందాం. పాండు రాజుకు కుంతి మరియు మాద్రి అనే ఇద్దరు భార్యలు ఉన్నారు. పాండు రాజు కిందమ అనే ముని శపించబడ్డాడు, అతను తన భార్యతో సన్నిహిత సంబంధం కలిగి ఉన్న క్షణంలోనే చనిపోవాలని శపించాడు. దురదృష్టవశాత్తు, పాండు మరియు మాద్రి శాపం గురించి మరచిపోయి సన్నిహితంగా ఉండే తప్పు చేశారు. ఫలితంగా, పాండు రాజు మరణిస్తాడు. పాండుపై మాద్రికి చాలా ప్రేమ ఉంది. శాపం గుర్తుకు రాలేదని మరియు పాండు రాజు మరణానికి కారణమైందని విచారంతో, మాద్రి తన శరీరాన్ని త్యాగం చేసింది వేరే ఏ కారణం వల్ల కాదు. సతి ఆచారం అని పిలవబడేది హిందూ ఆచారం అయితే, కుంతి తనను తాను ఎందుకు త్యాగం చేసుకోలేదు? మహాభారతంలో ‘సతి’ అనే



శ్లోకాన్ని నేను ఎప్పుడూ చూడలేదు.

**మధ్యయుగ కాలం నుండి ఒక ఉదాహరణ చూద్దాం:**

రతన్ సింగ్ మరియు అతని సైన్యం ముస్లిం ఆక్రమణదారుడితో జరిగే యుద్ధంలో ఓడిపోబోతున్నారు. రాణి పద్మావతి మరియు కోటలోని చాలా మంది మహిళలు తమ స్వంత ఇష్టానుసారం తమ ప్రాణాలను త్యాగం చేయాలని నిర్ణయించుకున్నారు ఎందుకంటే ఓటమి స్పష్టంగా ఉంది. వారు తమ మృతదేహాలను నెక్రోఫిలియాక్ (శవంతో లైంగిక శంభోగం) ఆక్రమణదారుల నుండి రక్షించుకోవడానికి ఉద్దేశించారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో ముస్లిం ఆక్రమణదారుల దాడుల సమయంలో హిందూ మహిళలు చేసే జోహార్‌ను సతి ఆచారం అని పిలవలేము. పద్మావతి మరియు ఇతర స్త్రీలు ముస్లిం ఆక్రమణదారులకు లైంగిక బానిసలుగా మారకుండా మరియు వారి రాక్షస దురాగతాల నుండి తమను తాము రక్షించుకోవడానికి తమ ప్రాణాలను త్యాగం చేశారు. తమ భర్తల మరణానంతరం తమ ప్రాణాలను త్యాగం చేసే స్త్రీల రకాన్ని వలసరాజ్యాల యుగంలో కూడా చూడవచ్చు. కారణం ఏమిటంటే, ఈ మహిళలు వలసవాదుల మరియు దుష్ట జమీందార్ల బానిసలుగా మారకుండా మరియు లైంగిక దురాగతాల నుండి తమను తాము రక్షించుకోవాలని కోరుకున్నారు. కొంతమంది పిచ్చివాళ్ళు మరియు వికృత మనస్తత్వం కలిగిన వ్యక్తులు దీనిని ‘సతి’ అని పేరు పెట్టారు మరియు దీనిని హిందూ ఆచారం అని పిలిచారుబీ ఇంకేమీ లేదు. వేదాలు లేదా పురాణాలు ‘సతి’ అనే ఆచారాన్ని పేర్కొనలేదు. ఆధునిక నెహ్రూ చరిత్రకారులు ఎల్లప్పుడూ హిందూ మతాన్ని మరియు హిందూ సంస్కృతిని కించపరచడానికి ఇష్టపడతారు, కాబట్టి వారు యువ తరం మనస్సులను ప్రభావితం చేయడానికి చరిత్ర పుస్తకాలలో ఈ సంఘటనను కీర్తిస్తూనే ఉన్నారు. జయతు సనాతన ధర్మ దయచేసి ఛానల్ సబ్‌స్క్రైబ్ చేయండి, మెసేజెస్ లైక్ , షేర్ మరియు ఫార్వర్డ్ చేయండి.

# పెన్షనర్ల నాలుగు డిమాండ్లను పరిష్కరించాలి.

## లేని పక్షంలో నవంబర్ 7న నిరసన దీక్ష

**– తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు జి దామోదర్ రెడ్డి.**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 27హైదరాబాద్**

తెలంగాణ పెన్షనర్లకు సంబంధించి ప్రధానమైన నాలుగు డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే నవంబర్ 7న ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో నిరసన దీక్ష చేపడతామని హెచ్చరించారు.



సోమవారం అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సెక్రటరీ జనరల్ సి. చంద్రశేఖర్ తో కలిసి దామోదర్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో రెండు లక్షల 60 వేల మంది అసోసియేషన్ కొనసాగుతుందనితో తమ డిమాండ్లపై పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లకు విన్నవించామని తమ సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని బాధాకరమన్నారు. కేవలం రూ.390 కోట్లు ఉద్యోగులకు కేటాయించినట్లు జూన్ 5 న నిర్వహించిన కేబినెట్ మీటింగ్ లో ప్రభుత్వం చెప్పిందని ఇవి పెన్షనర్లకు ఏమాత్రం సరిపోవని తెలిపారు. పెన్షనర్లకు వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు ఈహెచ్‌ఎస్ ద్వారా నగదు రహిత వైద్య సదుపాయాలను కల్పించాలని, పెన్షనర్స్ బెనిఫిట్స్‌ను క్లియర్ చేయాలని,పిఆర్‌సీని సత్వరం అమలు చేయాలని, ఐదు డిఆర్‌లను విడుదల చేయాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించాలని లేని పక్షంలో 10 వేల మంది పెన్షనర్లతో నిరసన దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఆ లోగా తమ డిమాండ్లను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పి. శ్యామ్ రావు, లక్ష్మీ నరసింహా రావు, గంగారెడ్డి, శంకర్ రెడ్డి, ఈశ్వరయ్య, ప్రహ్లాద రావు, టీ. ఇందర్ సింగ్, ఏ గోపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎస్. జగదీశ్వర్,వి. వెంకట్ రామ్ రెడ్డి, జి. వెంకట్ రెడ్డి, బీ.మురళీధర్ తదితరులు పాల్గొన్నారు. 7

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ దే

**– మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 27 హైదరాబాద్**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పక్కా కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు సోమవారం ముషీరాబాద్ అడిగ్మెట్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరణం సురేష్ నేతృతంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్ (టిల్లు) హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ అన్ని మతాలకు వర్గాలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఇతర పార్టీలకు ఓటు వేస్తే వృధా అవుతుందని అనుకొని కాంగ్రెస్ వైపు వేసేందుకు ముగ్గు చూపుతున్నారని తెలిపారు. జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సందీప్, కవిత, విజయ్ యాదవ్, నరేందర్, సోహెల్, కిరణ్, వల్లభ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలను కాపాడటానికి రక్తదానం ఎంతో అవసరం

**– రక్తదానం అలవాటుగా మారాలి**

**– సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 27 ముషీరాబాద్**



ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలని, ప్రాణాలను కాపాడటానికి రక్తదానం ఎంతో అవసరమనీ, రక్తదానం అలవాటుగా మారాలని సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి అభిప్రాయ పడ్డారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం బాగ్ లింగంపల్లి ఆర్టీసీ కళాభవన్ లో చిక్కడపల్లి, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ల ఆద్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని డిసిపి శిల్పవల్లి ప్రారంభించి మాట్లాడారు. ఈ రక్తదాన శిబిరంలో పోలీసులు, యువకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని రక్త దానం చేశారు. అమరవీరుల స్ఫూర్తితో ముందుకు వచ్చి రక్తదానం అందించిన దాతలకు డీసీపీ శిల్పవల్లి సర్టిఫికెట్లను అందించారు. చిక్కడపల్లి సబ్ డివిజన్ ఏసిపి రమేష్ కుమార్, ఇన్స్ పెక్టర్లు రాజు నాయక్, రాంబాబు, ముషీరాబాద్, చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వారియర్స్ సీజన్ 3.

**– క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన సూపర్ కింగ్ ముషీరాబాద్..**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 27 హైదరాబాద్:**



ఎన్టీఆర్ వారియర్స్ సీజన్ 3 పేరిట దోమలగూడలోని ఎన్టీఆర్ స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఠాకూర్ సుమన్ సింగ్ ఆధ్వర్యంలో జూలై 6 నుండి అక్టోబర్ 26 వరకు ప్రతి ఆదివారంలో మాత్రమే నిర్వహించిన పోటీలకు 20 జట్లు పాల్గొన్నాయి. 20 ఓవర్లతో టోర్నమెంట్ లో పోటీ పడిన జట్లు అక్టోబర్ 26న జరిగిన గ్రాండ్ ఫైనల్ కు ఫైర్ అండ్ బ్లడ్ జట్టుతో సూపర్ కింగ్స్ ముషీరాబాద్ పోటీ పడగా రెండు వికెట్ల తేడాతో సూపర్ కింగ్స్ ముషీరాబాద్ జట్టు విజయం సాధించింది. రన్నర్ అప్స్ గా ఫైర్ అండ్ బ్లడ్ నిలిచింది. ఈ సందర్భంగా విజేతలకు, రన్నర్ అప్స్ కు ట్రోఫీలు మెమోటోలు అందజేసి సత్కరించారు. ఉత్తమ బ్యాట్స్మెన్ గా అమర్ సింగ్, నర్సి ముదిరాజ్, ఉత్తమ బౌలర్గా సుమన్ సింగ్, ఉత్తమ ఫీల్డర్ మహేష్, ఫైనల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ జావిద్ నిలిచారు. పోటీల్లో పాల్గొన్న అన్ని జట్లకు అతిథులు అభిమానులు శుభాకాంక్షలు తెలిపి రాబోయే సీజన్లో మరింత ఆటలో నైపుణ్యత ప్రదర్శించి విజయం వైపు నడవాలని ఆకాంక్షించారు.

# మెదక్ ఎంపీ కి తీర్థ ప్రసాదాలు అందజేత

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**



కొండపాక మండలం స్వాతి పత్తి మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కేంద్ర ప్రభుత్వ పత్తి కొనుగోలు సంస్థ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు సెంటర్ ప్రారంభానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు విచ్చేయడం జరిగినది. ఈ సందర్భంలో బిజెపి కొమురవెల్లి మండల అధ్యక్షులు బూర్గోజు స్వరూపనాగరాజు మరియు జిల్లా ఉపాధ్యక్షులు దండ్యాల లక్ష్మారెడ్డి మల్లన్న స్వామి కండువా మరియు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బూరుగోజు నాగరాజు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో బీఆర్ఎస్ మైనార్టీ నేతలతో జరిగిన సమావేశంలో పాల్గొన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- కేటీఆర్ ప్రసంగంలోని ముఖ్య అంశాలు






**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 27 హైదరాబాద్**

పెద్ద పెద్ద లీడర్లను తీసుకొచ్చి ఇక్కడ కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్ ప్రకటించింది..మార్పు తెస్తాం అంటూ ప్రచారం చేసింది.రెండేళ్ల క్రితం మైనార్టీల కోసం 4వేల కోట్ల బడ్జెట్ పెడతామన్నారు.. పెట్టారా? లేదు మైనార్టీ సబ్ ప్లాన్ కూడా తెస్తామని చెప్పి కాంగ్రెస్ మాట తప్పింది.రెండేళ్లు అయిపోయాయి.. ఇంకో మూడేళ్లలో కూడా వీళ్లు చేసేది ఏమీ ఉండదు.కేసీఆర్ షాదీ ముబారక్ వంటి పథకాన్ని ప్రవేశపెట్టారు.. షాదీ ముబారక్ కింద లక్ష రూపాయలు ఇస్తే.. మేం అంతకంటే ఎక్కువ ఇస్తామని చెప్పింది కాంగ్రెస్.మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌కుగా చూస్తోంది.మైనార్టీ స్కూళ్లను కేసీఆర్ ప్రారంభించారు.. మైనార్టీ స్కూళ్ల వల్ల ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు అవుతున్నారు.నాలుగు ఉన్న మెడికల్ కాలేజీలు కేసీఆర్ 34కు పెంచారు విద్యార్థులకు 20 లక్షల స్కాలర్‌షిప్ ఇచ్చారు.. ఈ పదేళ్లలో ఎన్నో పనులు చేశాం.మేం కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు.కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదు.తెలంగాణలో 45 లక్షల మంది ముస్లింలు ఉన్నారు.కేసీఆర్ హయాంలో ఒక్కొక్కరిపై 5వేల రూపాయలు ఖర్చు చేశారు.. ఇది అన్ని రాష్ట్రాల కంటే చాలా ఎక్కువ.మైనార్టీల సంక్షేమం కోసం అత్యధికంగా ఖర్చు చేసింది కేసీఆరే ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు.. కానీ ఇక్కడ చెప్పరు. బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శించారు.ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారు.. హైడ్రా పై రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉంటారు రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారు. మీరు ఏ పార్టీలో ఉన్నారని వారిని అడగండి.. వాళ్లు సమాధానం చెప్పలేదు. ఇదే విషయంపై ఒకసారి జర్నలిస్టు కడియం శ్రీహరిని ప్రశ్నిస్తే.. ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా అని సమాధానం చెప్పారు.. ఇది వాళ్ల పరిస్థితి.సీఎం అవుతానని రేవంత్ రెడ్డి కూడా అనుకోలేదు ఒక యువకుడు మంచి రీల్ చేశాడు.. ఈ రెండేళ్లలో రేవంత్ రెడ్డి ఏం చేశారని అడిగితే.. ఆయన చేసింది ఒక్కటే కేసీఆర్ పేరు తీయడం.. కేసీఆర్‌ను గుర్తు చేసుకోవడం.. అంతే.మోదీ స్కూల్లో చదివాను.. చంద్రబాబు కాలేజీకి వెళ్లాను.. రాహుల్ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని రేవంత్ బహిరంగంగానే చెబుతారు.చౌకీదార్ చోర్ అని రాహుల్ అంటే.. రేవంత్ రెడ్డి కాదు కాదు.. ఆయన నా పెద్దన్న అని చెబుతారు.సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు సంస్థలు అని విమర్శిస్తే..రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారు. ఒక సంవత్సరం క్రితం పొంగులేటి ఇంటిపై ఈడీకి రైడ్స్ అయ్యాయి.ఒకటి కాదు రెండు రోజులు రైడ్స్ అయ్యాయి.నోట్లు లెక్కపెట్టే మెషిన్‌లను లోపలికి తీసుకెళ్లిన దృశ్యాలు అంతా చూశారు అంత జరిగిన తర్వాత ఏమైంది.. ఏమీ కాలేదు.. అంతా సైలెంట్. రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాయి.బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతకు లాభం చేకూరుస్తారు మోదీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా ఇక్కడ రేవంత్ అమలు చేస్తారు.బడే భాయ్ కోసం రేవంత్ రెడ్డి చేసిన పని ఇది.. ఇక్కడ నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కాంగ్రెస్–బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వం ఇది ఆరు గ్యారెంటీలు వంద గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పారు.తులం బంగారం ఇస్తాం, యువతులకు రూ.2500 ఇస్తాం, వృద్ధులకు రూ.4వేలు పెన్షన్ ఇస్తాం అని ఇలా అరచేతిలో స్వర్గం చూపించారు అదేదో సినిమాలో కోడిని వేలాడదీసి దాన్నే చికెన్ అనుకోమన్నట్లు.. ఇక్కడ కూడా అన్ని చెప్పారు కానీ ఒక్కటి కూడా అమలు చేయట్లేదు మైనార్టీ విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి కాంగ్రెస్ మాట తప్పింది కేసీఆర్ ఇచ్చిన పథకాలను కూడా ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసింది 2018లో ఎన్నికలు గెలిచిన తర్వాత మహమూద్ అలీని కేసీఆర్ డిప్యూటీ సీఎంని చేశారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎన్నుకోలేదు.షబ్బీర్ అలీ, అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించట్లేదా..? ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇచ్చి అజారుద్దీన్‌ను పక్కన పెట్టేశారు క్రికెట్‌లో అజారుద్దీన్ కట్ షాట్‌లు కొడితే.. ఇక్కడ అజారుద్దీన్‌నే కట్ చేసేశారు రేవంత్ రెడ్డి. రెండేళ్లలో ఏం చేశారని నిలదీస్తే వాళ్లు చెప్పేది ఒక్కటే ఒక్కటి.. అది ఫ్రీ బస్ మహిళలకు ఫ్రీ బస్ అంటారు.. పురుషులకు టికెట్ రేట్ డబుల్ చేశారు.ఇలాంటి మైనార్టీ సమావేశాలు ప్రతి జిల్లాలో జరగాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో కేసీఆర్ మరోసారి రావాల్సిన అవసరం ఉంది నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు ఉన్నాయి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు మైనార్టీలంతా కలిసి రావాలి

# రాష్ట్రంలో నిద్రావస్థలో విద్యారంగం

- విద్యార్థుల భవిష్యత్ తో రేవంత్ రెడ్డి చెలగాటం
- ఫీజు బకాయిలను విడుదల చేయకుంటే ఛలో హైదరాబాద్
- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 27 హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, విద్యా వ్యవస్థను నిద్రవస్థలోకి తీసుకెళ్తున్నారని ఎస్ఎఫ్ఐ విమర్శించింది. ఈ మేరకు సోమవారం హైదరాబాదులోని బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రజనీకాంత్ టి నాగరాజులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ముఖ్యమంత్రి హామీ మేరకు 1200 కోట్లయినా విడుదల చేయాలని కోరింది. లేని పక్షంలో అక్టోబర్ 30 న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యాసంస్థలు, ఇంజనీరింగ్, పీజీ, ఫార్మసీ, మెడికల్, ప్రొఫెషనల్ విద్యాసంస్థలు యూనివర్సిటీల బంద్ ప్రకటిస్తున్నట్లు పిలుపునిచ్చింది. బంద్ కు విద్యార్థులు తల్లిదండ్రులు యాజమాన్యాలు సహకరించాలని కోరింది. ఫీజులు బకాయిలు రాలేదన్న పేరుతో రియంబర్స్మెంట్ ఫీజులు విద్యార్థుల నుంచి బలవంతంగా వసూలు చేస్తున్నారని, పేద ఎస్సీ ఎస్టీ వెనుకబడిన మైనార్టీ వర్గాల విద్యార్థులు లక్షలాది రూపాయలు చెల్లించాలని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం విద్యార్థులకు భరోసా ఇచ్చేలా ఫీజులు చెల్లింపు కోసం గ్యారెంటీ ఇచ్చి, జీవో



విడుదల చేయాలని విద్యార్థుల భవిష్యత్తు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి విద్యాశాఖ పై అవగాహన లేకపోవడం వల్ల విద్య ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం లేదని విద్యారంగం నిద్రవస్తులకి వెళుతుందని అన్నారు. విద్యాశాఖ మంత్రి గా ముఖ్యమంత్రి ఉండి కనీసం ఇన్ని సంవత్సరాల నుండి విద్యార్థులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వెల్లబుచ్చారు. విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు, డైట్, కాస్మోటిక్ ఛార్జీల బకాయిలు, ఫీజు బకాయిలు వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ముఖ్యమంత్రి స్పందించడం లేదని, వెంటనే విద్యారంగం సమస్యలపై రివ్యూ సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.మమత,రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అశోక్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కార్తీక్, లెనిన్,హైదరాబాద్ జిల్లా నాయకులు నాగేందర్, స్టాలిన్ లు పాల్గొని మాట్లాడారు.

# రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులను పరిశీలించిన జిల్లా ఇంఛార్జి కలెక్టర్

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 27 వేములవాడ**



వీటీఏడీఏ ఆధర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి, విస్తరణ పనులను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో సోమవారం పరిశీలించారు. ఆలయ విస్తరణలో భాగంగా ప్రణాళిక ప్రకారం ఇప్పటివరకు చేపట్టిన కూల్చివేత పనులను ఆలయ, ఆర్ బి అధికారులు ఇంచార్జి కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రచార రథం, ఆలయం ముందు రహదారి విస్తరణ, తదితర అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు.అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ఇంచార్జి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రగతిలో ఉన్న పనుల వివరాలను, కల్పించబోయే సౌకర్యాల గురించి సంబంధిత అధికారులు ఇంచార్జి కలెక్టర్ కు వివరించారు. సందర్శనలో ఈఓ రమాదేవి, ఆర్డీఓ రాధాబాయి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, ఆర్ బి ఈఈ నరసింహా చారి, వీటీఏడీఏ సీపీఓ అన్సారీ, నీటి పారుదల శాఖ ఈఈ కిషోర్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు. గుడి చెరువు బండ్ సందర్శన వీటీఏడీఏ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న వేములవాడ గుడి చెరువు బండ్ ను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. బండ్ నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభించారు అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన పనులను పరిశీలించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సందర్శనలో పర్యాటక సంస్థ ఎస్ఈ సరిత, వీటీఏడీఏ సీపీఓ అన్సారీ, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్ గాంధీ ప్రయాణానికి ఆటో ఇచ్చిన యజమాని డ్రైవర్ గా మారిండు.

- రెండు సంవత్సరాల కాలంలో ఉన్న రెండు ఆటోలు అమ్ముకొని డ్రైవర్ గా మారిన అలీ
- కాంగ్రెస్ పాలనలో దిగజారిన ఆటో డ్రైవర్ల సమస్యల పైన ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 27 హైదరాబాద్**

జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ నుంచి తెలంగాణ భవన్ వరకి ఆటోలో ప్రయాణించిన కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్ల ఓట్లతో గెలిచి వచ్చి వారికి తీరని అన్యాయం చేస్తున్న తీరును ఎండగడుతూ ఈరోజు బీఆర్ఎస్ నేతలంతా హైదరాబాద్ నగరంలో ఆటోలో ప్రయాణించి ఆటో డ్రైవర్ల సాధక బాధకలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ నుంచి తెలంగాణ భవన్ వారికి ఆటోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ మష్రత్ ఆలీతో కేటీఆర్ మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన పరిస్థితిలను స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీని తానే స్వయంగా తీసుకువెళ్లాలని వెళ్లానని తెలిపిన ఆలీ ఆ తర్వాత తనకు ఉన్న రెండు ఆటలు అమ్ముకొని ఇప్పుడు డ్రైవర్ గా కూలీగా పనిచేస్తున్నట్లు తన ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి పట్ల మష్రత్ అలీ పరిస్థితి పట్ల ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని మోసాన్ని ప్రతిపక్ష పార్టీగా ఎండగట్టి ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేలా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకు వస్తామన్నారు. కేటీఆర్ తెలంగాణ భవన్ కి చేరుకొని ఆ తర్వాత అక్కడ జరిగిన ఆటో డ్రైవర్ల సమావేశంలో ప్రసంగించారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్జీపిఏటి ల నిరసన..

- పెన్షనర్స్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్..
- స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్..

**మేకార్తి, దినపత్రిక అక్టోబర్ 27 హైదరాబాద్:**




తమకు రావలసిన పెన్షనర్స్ బెనిఫిట్స్ ను సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎస్జీపిఏటి) హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. సూర్యనారాయణ అధ్యక్షతన సోమవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఫెన్షనర్స్ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వి నర్సింగరావు, అదనపు ప్రధాన కార్యదర్శి వెలిశోజు రామ మనోహర్, ఆర్థిక కార్యదర్శి బి నర్సయ్య మాట్లాడుతూ 2024 మార్చి నుండి ఇప్పటి వరకు రిటైరైన పెన్షనర్లందరికీ సత్వరమే పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లింపులు జరపాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు రిటైరైన వారికి సుమారు 13 వేల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని చెల్లించక పోవటం వలన మానసిక వ్యధ తో అనారోగ్య పాలై పిల్లల పెళ్ళిళ్ళు చేయలేక ఇంటి నిర్మాణం ఈ ఐ ఎం లు కట్టలేక రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 24 మంది పెన్షనర్లు మరణించినా ప్రభుత్వం స్పందించక పోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మరణాలన్నీ ప్రభుత్వ హత్యలుగా భావించి మానవ హక్కుల సంఘం సుమోటోగా కేసు స్వీకరించి తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# హెచ్పి పెట్రోల్ బంక్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన ఏఎంసీ చైర్మన్

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 27 ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలం పదిర రాగట్లపల్లె ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పాటుచేసిన హెచ్పి పెట్రోల్ బంక్ నిర్వాహకులు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ బాలచందర్ రెడ్డి పెట్రోల్ బంక్ ను ఈరోజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ సాబేర బేగం షేక్ గౌస్, హెచ్పి సేల్స్ ఆఫీసర్ బలరాం శర్మ , ముఖ్య అతిథులు డాక్టర్ సత్యనారాయణ స్వామి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రముఖ సీనియర్ జర్నలిస్టు బాలచందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

# అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
- 100% ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలి
- రాబోయే 2 రోజులపాటు తుపాన్ కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం
- పత్తి , ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 27 సిరిసిల్ల ప్రతినిధి**

తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో రైతుల పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.పత్తి, ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా, ఐడీఓసీ నుంచి ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే 2 రోజుల పాటు తుపాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజోన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా కలెక్టర్ లు జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు.నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 100% ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని ఆదేశించారు. పంట కొనుగోలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు సివిల్ సప్లై కమిషనర్ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు.అన్నారు. పంట కొనుగోలు విషయంలో చిన్న తప్పు, అక్రమాలకు కూడా ఆస్కారం లేదని, ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి తుఫాన్ ప్రభావంతో రాబోయే 2 రోజుల పాటు తూర్పు తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోతలు వాయిదా వేయాలని మంత్రి రైతులకు విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన మొక్కజోన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.మార్కెట్ కు చేరిన పంట అకాల వర్షాలకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ ఉత్పత్తులను కొనుగోలుకు సైతం కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కలెక్టర్లకు మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల కులాల వద్ద తేమ శాతం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకుని వచ్చేలా చూడాలన్నారు.12% కంటే ఎక్కువ తేమ ఉంటే సిసిఐ కేంద్రంలో పత్తి కొనుగోలు చేయాలన్నారు. మన రైతులకు నష్టం కల్గవద్దని వీలైనంతవరకు పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని, బోర్డర్ జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మన దగ్గర పంట అమ్ముకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ ధాన్యం, పత్తి, మొక్కజోన్న పంటలను రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం మద్దతు ధర అందించి పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తుందన్నారు. రాబోయే 45 రోజుల నుంచి 2 నెలల కాలంలో ధాన్యం కొనుగోలు ఉధృతంగా జరుగనుందని, అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా ప్రస్తుతం పత్తి కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ జరుగుతుందని, ప్రతి గ్రామం లో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల అప్ డేట్ మొబైల్ నెంబర్ వివరాలు సేకరించి షెడ్యూల్ ప్రకారం పత్తి కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండాలి ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ రైతులకు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని, పంట ఉత్పత్తులు వర్షానికి తడవకుండా జాగ్రతలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఏఓ అఫ్జల్ బేగం, డీ సీ ఓ రామకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, సీసీఐ, డీసీఎంఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దే పత్తి విక్రయించాలి

- జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్27 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో గల పత్తి రైతులకు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన కాపస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని దగ్గరలో ఉన్న సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దనే తమ పత్తిని విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర 8110 పొందాలని చూచించారు.అదేవిధంగా సిసిఐ నిబంధనకు అనుకూలంగా తేమశాతంతో నాణ్యమైన పత్తిని తీసుకెళ్లి విక్రయించాలి. మరి ముఖ్యంగా దళారులను నమ్మి తక్కువ ధరకు పత్తి అమ్మ వద్దు అని రైతులకు తెలిపారు. సీసీఐ నిబంధనలకు అనుగుణంగా ఉన్న పత్తిని సిసిఐ కేంద్రంలో ఎవరైనా అవకాతవకలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని కూడా తెలిపారు.ఒకవేళ సీసీఐకొనుగోలు కేంద్రంలో ఎవరైనా కావాలని రైతులను మోసం చేస్తే అట్టి కేంద్రం పై చట్టరీత్యా చర్యలు కూడా తీసుకోబడును అని అన్నారు.పత్తి రైతులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా సీసీఐ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోంది అదేవిధంగా ఏ రైతుకైనా ఎక్కడ ఇబ్బంది జరిగిన నేరుగా మమ్మల్ని సంప్రదించవచ్చు అని తెలిపారు.జనగామ లో చిల్లర కాంటలు అన్ని మూసి తలాలు వేశాము అని అన్నారు.అదేవిధంగా ఎవరైన ఇంకా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అని మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ హెచ్చరించారు .



# జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 27 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు, ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జ్ డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఉదయం 10.30 గంటలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డలోని గోకుల్ సినిమా థియేటర్ వద్ద ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, గోకుల్ సినిమా థియేటర్ నుండి సుల్తాన్ నగర్ వరకు ఆటోలో ప్రయాణం నిర్వహించారు.ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చనిపోయిన 161 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే రూ.20 లక్షల పరిహారం అందించాలన్నారు. ఆటో కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలల్లో ఉచిత విద్య అందించాలన్నారు. ఆటో డ్రైవర్లకు ఆటో రుణ మాఫీ చేయాలని, డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని, నెలకు రూ.10,000 ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, కార్మిక సంఘ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్జిపిఏటి ల నిరసన

- పెన్షనర్స్ బెనిఫిట్స్ చెల్లించాలని వినతిపత్రం
- స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 27 హైదరాబాద్**

తమకు రావలసిన పెన్షనర్స్ బెనిఫిట్స్ ను సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎస్జిపిఎటి) హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టింది. అనంతరం హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి కి విజ్ఞాపన పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి విజ్ఞాపన పత్రం పంపాలనే పిలుపు లో భాగంగా హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో, ప్రధాన కార్యదర్శి ఎ. సూర్యనారాయణ అధ్యక్షత న హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టానన్నారు. కార్యక్రమంలో హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వి నర్సింగరావు, అదనపు ప్రధాన కార్యదర్శి వెలిశోజు రామ మనోహర్, ఆర్థిక కార్యదర్శి బి నర్సయ్య లు మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైరైన పెన్షనర్లందరికీ సత్వరమే పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లింపులు జరపాలని డిమాండ్ చేశారు. సుమారు 13 వేల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని చెల్లించక పోవటం వలన పెన్షనర్స్ మానసిక వ్యధ తో,అనారోగ్య పాలై ,పిల్లల పెళ్ళిళ్ళు చేయలేక, ఇంటి నిర్మాణ ఇఎంఐలు కట్టలేక రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 24 మంది పెన్షనర్లు మరణించినా ప్రభుత్వం స్పందించక పోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మరణాలన్నీ ప్రభుత్వ హత్యలుగా భావించి మానవ హక్కుల సంఘం సుమోటోగా కేసు స్వీకరించి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జి లక్ష్మి, కాంతాభాయి, డి అంజయ్య, యస్ యాదయ్య, జిల్లా కమిటీ బాధ్యులు లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి అదనపు ఎస్పీ చంద్రయ్య.




**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 27 సిరిసిల్ల ప్రతినిధి**



జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం పట్టణ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, సమాజంలో శాంతి భద్రతల స్థాపనకు పోలీసులు చేస్తున్న కృషి గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.అలాగే పోలీస్ శాఖ, ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.సైకిల్ ర్యాలీలో పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధుకర్,ఆర్.ఐలు మధుకర్, రమేష్ ,యాదగిరి,ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీ లో పాల్గొన్న ముస్తాబాద్ ఎస్సై గణేష్

- ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 27 ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు పోలీసు అమరవీరులకు జోహార్లు ప్రజలకు ఇట్లాంటి ఇబ్బందులు కలిగిన తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందుండి ఆదుకునే మొదటి వ్యక్తి పోలీస్ అన్నారు 100 నంబర్ కు ఫోన్ కొట్టగానే వెంటనే స్పందించి ప్రజల కి రక్షణ కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తు ఆపదలో ముందుండే వ్యక్తులు మన పోలీస్ అన్నలు అన్నారు ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలతో మమేకమైనా కూడా అదే సందర్భంలో సంఘవిద్రోహ శక్తుల పట్ల ఘాటుగా వ్యవహరిస్తూ ప్రజలకు మంచి చేయడం లో ముందుంటున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ జిల్లా నాయకులు మండల నాయకులు సీనియర్ నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com